


# టైమ్స్

E-Magazine from T-SAT NETWORK


ఫిబ్రవరి 2026

Vol. VIII, Issue 14


SCERT




EAPCET




LAW & PG Entrance





TG Ed.CET




AROGYA MITHRA




GENERAL STUDIES




MANOMITHRA




RYTHU MITHRA







టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవారం ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
TSAT.TV
FEBRUARY 2026
Vol. VIII, Issue 14
http:softnet.telangana.gov.in



## ఇ-మ్యాగజైన్



సమానత్వం, సంఘీభావం ద్వారానే న్యాయమైన, సమగ్రమైన ప్రపంచాన్ని సృష్టించగలం. అందుకు దేశాల మధ్య సుసంపన్నమైన, శాంతియుత సహజీవనానికి సామాజిక న్యాయం ఒక అంతర్లీన సూత్రం కావాలి. అంటే వివక్షత లేని సమసమాజ స్థాపన జరగాలి. స్థిరమైన భవిష్యత్తు కోసం న్యాయమైన పరివర్తనను బలోపేతం చేయాలి. దీనికి పర్యావరణ స్థిరత్వాన్ని సామాజిక న్యాయంతో ముడిపెట్టే సమగ్ర విధానం అవసరం. 19వ శతాబ్దంలో ఉదయించిన ఈ భావనకు కారణం సాంఘిక నిర్మాణం ద్వారా సంపద, సౌకర్యాలలో విస్తృతంగ అసమానతలు ఏర్పడడమే. దీనికోసం సమిష్టి చర్య, సమ్మిళిత విధానాలతో స్థిరమైన ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలి. ఈ నేపథ్యంలో సామాజిక సమానత్వాన్ని సాధించడంలో ప్రపంచ ప్రయత్నాల అవసరాన్ని గుర్తించి ఐక్యరాజ్యసమితి ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 20న సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఇది పేదరికం, బహిష్కరణ, నిరుద్యోగం మరియు మానవ హక్కుల దుర్వినియోగం వంటి అంశాలపై దృష్టిని ఆకర్షిస్తుంది. "సమ్మిళిత తత్వాన్ని సాధికారపరచడం - సామాజిక న్యాయం కోసం అంతరాలను తగ్గించడం" అనే ఈ సంవత్సరం థీమ్ లక్ష్యాలు నెరవేరాలంటే సంఘాలకు అధికారం ఇవ్వాలి, మానవ హక్కులను ప్రోత్సహించాలి, అసమానతలను పారద్రోలాలి. ఈ దిశగా మనందరం కృషి చేయాలి.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- తెలంగాణ పాఠశాల విద్యాశాఖ: విజ్ఞానాభివృద్ధి కార్యక్రమాలు
- తెలంగాణ లా, పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్: టి-సాట్ పాఠాలు
- కామన్ ఎంట్రన్స్ టెస్ట్ "ఎప్సెట్" పరీక్షలు: గైడెన్స్ తరగతులు
- టిజి ఎడ్సెట్ 2026 కోసం ప్రత్యేక అవగాహన క్లాసులు
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: టి-సాట్ శిక్షణ
- కరంట్ అఫైర్స్: జనవరి 2026 అంతర్జాతీయ అంశాలు
- నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- ఆరోగ్యమిత్ర: అలసట వెనుక అసలు కారణం "అనీమియా"
- ఉన్నత స్థితికి ఎదగడానికి "చదువు" ఒక సాధనం: సైకాలజిస్ట్ నెహ్రూ
- రైతుమిత్ర: తేనెటీగల పెంపకంతో రైతులకు అదనపు ఆదాయం
- టి-సాట్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాల వివరాలు


### తెలంగాణ పాఠశాల విద్యాశాఖ: విజ్ఞానాభివృద్ధి కార్యక్రమాలు



విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం విద్యా వార్షిక కార్యక్రమాలతో పాటు విలువ ఆధారిత శిక్షణ, జీవన నైపుణ్యాలను కల్పించాలనే లక్ష్యంతో పాఠశాల విద్యా శాఖ కృషి చేస్తున్నది. ఈ దిశగా టి-సాట్ వేదికగా ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నది. ఫిబ్రవరి 17న ఏడవ తరగతికి చెందిన సాంఘికశాస్త్రంలో, 18వ తేదీన పదవ తరగతికి సంబంధించిన హిందీ సబ్జెక్టులో బోధించాల్సిన పాఠ్యాంశాలను, అందులో విద్యార్థులు అవగాహన చేసుకోవలసిన అంశాలను రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి రిసోర్స్ పెర్సన్స్, సమగ్ర శిక్ష విషయ నిపుణులు వివరించారు. 19వ తేదీన జరిగిన ప్రత్యక్ష కార్యక్రమంలో జీవన నైపుణ్యాలు అనే అంశంపై రిసోర్స్ పెర్సన్స్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలు, సహపాఠ్యాంశాలతో పాటు జీవన నైపుణ్యాలు నేర్పించడం చాలా అవసరమని, విద్యార్థులలో వాటిని పెంపొందించాలని పేర్కొన్నారు.

### LAWCET

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మే నెలలో నిర్వహించబోతున్న తెలంగాణ లా అండ్ పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం...

Continued on page 02

### TG EAPCET

ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఎప్సెట్ పరీక్షలను జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ,...

Continued on page 03

### GENREAL STUDIES

ప్రభుత్వ రంగ సంస్థలు ప్రకటించే అనేక రకాలైన ఉద్యోగాల నోటిఫికేషన్లను అనుసరించి ఆయా ఉద్యోగాలకు అనువైన విధంగా...

Continued on Page 07

### AROGYAMITHRA

రక్తంలో ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలు తగినంతగా లేకపోవడం వల్ల శరీరంలోని కణజాలాలకు ఆక్సిజన్ సరఫరా తగ్గుతుంద...

Continued on page 10

### RAITHUMITHRA


తేనెటీగల ప్రాముఖ్యత వాటి పెంపకం లో పాటించాల్సిన పద్ధతుల గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డా. వి. సునీత తెలియజేశారు. ఈ...

Continued on page 11

SUBSCRIBE NOW

| |
|---|
| A Session on Social Subject for 7th Class \| SCERT \| School Education Department \| T-SAT |
| A Session on Hindi Subject for 10th Class \| SCERT \| School Education Department \| T-SAT |
| Life Skills Session \| SCERT \| School Education Department \| T-SAT |
| A Session on Inclusive Education \| SCERT \| School Education Department \| T-SAT |

## తెలంగాణ లా, పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్: టి-సాట్ పాఠాలు





ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మే నెలలో నిర్వహించబోతున్న తెలంగాణ లా అండ్ పీజీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం టి-సాట్ అవగాహన తరగతులను ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. సిలబస్ ఆధారంగా పాఠ్యాంశ నిపుణులతో రూపొందించిన ప్రసారాలు అభ్యర్థులకు ఎంతగానో ఉపకరిస్తాయి అనడంలో సందేహం లేదు. ప్రతీరోజు సాయంత్రం ఆరు నుండి ఏడు గంటల వరకు, పున:ప్రసారంలో విద్య ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఏడు గంటల వరకు ప్రసారమవుతున్న గత వారం క్లాసులను పరిశీలిద్దాం. పార్ట్-ఎ లో భాగంగా హిస్టరీ సబ్జెక్టులో జైనిజమ్, విదేశీ దండయాత్రలు, మౌర్య సామ్రాజ్యం, పుష్యభూపతి వంశం, ఢిల్లీ సుల్తానులు ప్రసారం కాగా, పార్ట్-సి లీగల్ ఆప్టిట్యూడ్ లో భాగంగా లా ఆఫ్ టార్ట్స్, క్రిమినల్ లా, ఫ్యామిలీ లా, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ పాఠ్యాంశాలను నిపుణులు సమగ్రంగా బోధించారు.

## LAWCET

| |
|---|
| TG LAWCET \| Ancient India - New Religion - Buddhism \| T-SAT |
| TG LAWCET \| Legal Aptitude - Legal Maxims & Foreign Pharses (Part-2) \| T-SAT |
| TG LAWCET \| Ancient India - Jainism \| T-SAT |
| TG LAWCET \| Legal Aptitude - Law of Torts (Part-1) \| T-SAT |
| TG LAWCET \| Ancient India - Foreign Invasions \| T-SAT |
| TG LAWCET \| Legal Aptitude - Law of Torts (Part-2) \| T-SAT |
| TG LAWCET \| Ancient India - Mourya Empire \| T-SAT |
| TG LAWCET \| Legal Aptitude - Criminal Laws (Part-1) \| T-SAT |
| TG LAWCET \| GK - History (Part-A) - Post Mauryan Era \| T-SAT |
| TG LAWCET \| Legal Aptitude - Criminal Laws (Part-2) \| T-SAT |
| TG LAWCET \| Ancient India - Pushyabhuti Dynasty (పుష్యభూతి వంశం) \| T-SAT |
| TG LAWCET \| Legal Aptitude - Criminal Laws (Part-3) \| T-SAT |
| TG LAWCET \| Medieval India - Rashtakootulu (రాష్ట్రకూటులు) \| T-SAT |
| TG LAWCET \| Legal Aptitude - Family Laws \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## కామన్ ఎంట్రన్స్ టెస్ట్ "ఎప్సెట్" పరీక్షలు: గైడెన్స్ తరగతులు




ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఎప్సెట్ పరీక్షలను జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ ఆధ్వర్యంలో మే నెలలో జరగనున్నాయి. ఇందులో ఉత్తీర్ణత సాధించిన ఔత్సాహిక యువత 2026-27 విద్యా సంవత్సరానికి బి.ఇ, బి.టెక్, వైద్య విద్యను అభ్యసించడానికి అర్హులు. అభ్యర్థులు వీటిల్లో అర్హత సాధించాలంటే సాధన చేయకతప్పదు. ఈ నేపథ్యంలో టి-సాట్ నెట్వర్క్ పూర్తి సిలబస్ ను పరగణనలోనికి తీసుకొని నిపుణుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన 530కు పైగా పాఠాలను ప్రసారం చేస్తోంది. విద్యార్థులకు నూటికి నూరు శాతం అర్హత సాధించేలా రూపుదిద్దుకున్న గతవారం ప్రసారమైన పాఠాలను క్రింద యిచ్చిన లింకులను శోధించడం ద్వారా పున:పరిశీలన చేయవచ్చు. నిపుణ ఛానల్ లో మ్యాథ్స్-2A, ఫిజిక్స్, విద్య ఛానల్ లో మ్యాథ్స్-1A, కెమిస్ట్రీ పాఠ్యాంశాలను సోదాహరణంగా నిపుణులు బోధించారు.

| EAPCET |
| --- |
| Chemistry \| Chemical Equations - (Part-1) \| EAPCET \| T-SAT |
| Chemistry \| Chemical Equations (Part-2) \| EAPCET \| T-SAT |
| Chemistry \| Chemical Bond - (Part-1) \| EAPCET \| T-SAT |
| Chemistry \| Chemical Bond - (Part-2) \| EAPCET \| T-SAT |
| Chemistry \| Types Of Chemical Reactions \| EAPCET \| T-SAT |
| Chemistry \| Atomic Structure (Part-2) \| EAPCET \| T-SAT |
| Chemistry \| Acid Bases & Salts \| EAPCET \| T-SAT |
| Chemistry \| Atomic Structure (Part-1) \| EAPCET \| T-SAT |
| Chemistry \| Principles Of Metallurgy (Part-1) \| EAPCET \| T-SAT |
| Chemistry \| Classification Of Elements The Perodic Table (Part-2) \| EAPCET \| T-SAT |
| Chemistry \| Classification Of Elements The Perodic Table (Part-1) \| EAPCET \| T-SAT |
| Chemistry \| Covalent \| EAPCET \| T-SAT |
| Chemistry \| Ionic Bond \| EAPCET \| T-SAT |
| Chemistry \| Principles Of Metallurgy (Part-2) \| EAPCET \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 16

- భారతీయ చలనచిత్ర పితామహుడిగా పేరుగాంచిన దాదాసాహెబ్ ఫాల్కే మరణం – 1944
- భారతదేశానికి చెందిన ఖగోళ భౌతిక శాస్త్రవేత్త మేఘనాధ్ సాహా మరణం – 1956
- సత్యం కేసును ప్రభుత్వం సిబిఐకి అప్పగించింది – 2009
- తెలుగు పాత్రికేయుడు, పత్రికా సంపాదకుడు, రచయిత నార్ల వెంకటేశ్వరరావు మరణం – 1985
- పారిశ్రామికవేత్త, మాజీ భారత పార్లమెంటు సభ్యుడు లగడపాటి రాజగోపాల్ పుట్టినరోజు – 1964
- వెస్టిండీస్ క్రికెట్ క్రీడాకారుడు మైకెల్ హోల్డింగ్ పుట్టినరోజు - 1954

## టిజి ఎడ్సెట్ 2026 కోసం ప్రత్యేక అవగాహన క్లాసులు



తెలంగాణ ఉన్నత విద్యామండలి అధికారికంగా తెలంగాణ ఎడ్సెట్ 2026 కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ను కాకతీయ యూనివర్శిటీ, వరంగల్ నిర్వహిస్తోంది. ఇందులో ఉత్తీర్ణులయిన అభ్యర్థులకు బి.ఇడి రెగ్యులర్ కోర్సులను అభ్యాసం చేయడానికి అవకాశం లభిస్తుంది. ఈ నేపథ్యంలో టి-సాట్ ఎడ్సెట్ లోని సిలబస్ ఆధారంగా, విషయ నిపుణుల ఆధ్వర్యంలో అవగాహన పాఠాలను ప్రసారం చేస్తున్నది. మరి గతవారం ప్రసారమైన అవగాహన తరగతులను పరిశీలిద్దాం. మ్యాథ్స్ సబ్జెక్టులో కోఆర్డినేట్ జ్యామెట్రీ, అల్జీబ్రా నాలుగు భాగాలు, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్ ట్రిగ్నామెట్రీ పాఠాలు ప్రసారమవగా, ఫిజిక్స్ లో భాగంగా కైనమేటిక్స్ అండ్ డైనమిక్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిసిటీ, అయస్కాంత తత్వం వంటి పాఠాలను నిపుణులు బోధించారు.

## Ed.CET

- TG Ed.CET | Mathematics : Co-Ordinate Geometry (నిరూపక రేఖాగణితం) (Part-2) | T-SAT
- TG Ed.CET | Physics - Gathi Shastram (Kinematics And Dynamics) (Part-1) | T-SAT
- TG Ed.CET | Competitive General English - Fill In The Blanks (Part-1) | T-SAT
- TG Ed.CET | International Relations - Other Countries (India-Africa) | T-SAT
- TG Ed.CET | Science & Technology - Robotics (Part-3) | T-SAT
- TG Ed.CET | Indian Polity & Constitution - Features | T-SAT
- TG Ed.CET | Mathematics : Co-Ordinate Geometry (నిరూపక రేఖాగణితం) (Part-3) | T-SAT

"మనం ఎదుర్కొనే ప్రతి కష్టం వెనుకా ఓ అవకాశం దాగి ఉంటుంది" - ఐన్‌స్టీన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# Ed.CET

| |
|---|
| TG Ed.CET \| Physics - Gathi Shastram (Kinematics And Dynamics) (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| Competitive General English - Fill In The Blanks (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| International Relations - Other Countries (India-UK) \| T-SAT |
| TG Ed.CET \| Science & Technology - Defence Sector (Part-1) T-SAT |
| TG Ed.CET \| Indian Polity & Constitution - Union and its Territories \| T-SAT |
| TG Ed.CET \| Physics - Gathi Shastram (Kinematics And Dynamics) (Part-3) \| T-SAT |
| TG Ed.CET \| Physics - Electronics (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| Mathematics : Algebra (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| Competitive General English - Active Voice And Passive Voice \| T-SAT |
| TG Ed.CET \| International Relations - Uno and its Organs (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| Science & Technology - Defence Sector (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| Indian Polity & Constitution - Indian Citizenship \| T-SAT |
| TG Ed.CET \| Mathematics : Algebra (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| Competitive General English - Direct & Indirect Speech (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| International Relations - Uno and its Organs (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| Science & Technology - Defence Sector (Part-3) \| T-SAT |
| TG Ed.CET \| Indian Polity & Constitution - Fundamental Rights (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| Mathematics - Algebra (Part-3) \| T-SAT |
| TG Ed.CET \| Physics - Electronics (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| Competitive General English - Direct & Indirect Speech (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| International Relations - Uno and its Organs (Part-3) \| T-SAT |
| TG Ed.CET \| Science & Technology - Defence Sector (Part-4) \| T-SAT |
| TG Ed.CET \| Indian Polity & Constitution - Fundamental Rights (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| Mathematics - Algebra (Part-4) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# Ed.CET

| |
|---|
| TG Ed.CET \| International Relations - G7 And G21 \| T-SAT |
| TG Ed.CET \| Science & Technology - Defence Sector (Part-5) \| T-SAT |
| TG Ed.CET \| Indian Polity & Constitution - Composition Of Parliament & President (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| Mathematics - Quadratic Equations \| T-SAT |
| TG Ed.CET \| Physics - Magnetism (అయస్కాంతత్వం) (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| Competitive General English - Idioms and Phrases (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| International Relations - QUAD Group \| T-SAT |
| TG Ed.CET \| General Science - Science & Technology - Energy Resources(శక్తి వనరులు) (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| Indian Polity & Constitution - President & Vice President (Part-2) \| T-SAT |


## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 17

- తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పుట్టినరోజు – 1954
- తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి మరణం – 1986
- గాంధీజీ మొదటిసారి శాంతినికేతన్‌ను సందర్శించారు – 1915
- డేవిడ్ హారే (ఆర్కిటెక్ట్) పుట్టినరోజు – 1775
- రాజకీయ కార్టూనిస్టు అసీం త్రివేదీ పుట్టినరోజు – 1987
- మైక్రోసాఫ్ట్ సంస్థ విండోస్-2000 (కంప్యూటర్ ఆపరేటింగ్ సాఫ్ట్‌వేర్) ను విడుదల చేసింది – 2000
- భారతీయ సినిమా నటీమణి సదా పుట్టినరోజు - 1984

"మన లోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనల్ని భయపెట్టలేడు" - గౌతమ బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: టి-సాట్ శిక్షణ




ప్రభుత్వ రంగ సంస్థలు ప్రకటించే అనేక రకాలైన ఉద్యోగాల నోటిఫికేషన్లను అనుసరించి ఆయా ఉద్యోగాలకు అనువైన విధంగా నిపుణుల ఆధ్వర్యంలో అవగాహనా క్లాసులను రూపొందించి ప్రసారం చేయడం టి-సాట్ ప్రత్యేకత. ఆ రీతిలో రూపొందించినవే జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన ప్రసారమవుతున్న గైడెన్స్ కార్యక్రమాలు. గతవారం ప్రసారమైన అవగాహన కార్యక్రమాలలో సైన్స్ అండ్ టెక్నాలజీ సబ్జెక్టులో భాగంగా నానో టెక్నాలజీ, రోబోటిక్స్, డిఫెన్స్ సెక్టార్స్ గురించి నిపుణులు వివరించారు. ఆధునిక భారతదేశ చరిత్రలో సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్, తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ సమాజం – లక్షణాలు, కళలు వాస్తు శిల్పం, గిరిజనులు-పండుగలు, హస్తకళల రంగం వంటి పాఠ్యాంశాలను బోధించారు. సామాజిక వెలిలో జోగిని, దేవదాసి, వెట్టిచాకిరి, మతతత్వం వంటి పాఠాలు, ప్యూర్ మ్యాథ్స్ లో వాల్యూమ్స్-సర్ఫేస్ ఏరియాస్, నంబర్ సిస్టమ్ నాలుగు భాగాలు ప్రసారమయ్యాయి.

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Physical Science - Gravitation (గురుత్వాకర్షణ) (Part-2) \|\| GS for All CE \|\| T-SAT |
| Indian History (Modern India) - గాంధేయ వాదం - గాంధీ జీవిత చరిత్ర \|\| General Studies for All CE |
| Social Exclusion - జోగిని / దేవదాసి (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Verbal Reasoning - కోడింగ్ - అసమానతలు \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - జోగిని / దేవదాసి (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Economy - Prasthutha Arthika Sthiti (Part-1) \| General Studies for All Competitive Exams |
| Indian History (Modern India) - సుభాష్ చంద్రబోస్ - ఆజాద్ హింద్ ఫౌజ్ \|\| General Studies for All CE |
| Verbal Reasoning - Series Test (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana  Economy - Prasthutha Arthika Sthiti (Part-2) \| General Studies for All Competitive Exams |
| Verbal Reasoning - Series Test (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - తెలంగాణ సమాజం - లక్షణాలు \|\| General Studies for All CE \|\| T-SAT |
| Social Exclusion - Bonded Labour (వెట్టి చాకిరి) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Economy - Prasthutha Arthika Sthiti (Part-3) \| General Studies for All Competitive Exams |
| Logical Reasoning - Directions (దిక్కులు) (Part-1) \|\| General Studies for All Competitive Exams |
| Social Exclusion - Communalism (మతతత్వం) \| General Studies for All Competitive Exams \| T-SAT<br>Telangana Movement - తెలంగాణలో గిరిజనులు - పండుగలు (పార్ట్ -2) \| General Studies for All CE |

"దుఃఖాన్ని మరిపించగల దివ్యమైన ఔషధం పనిలో నిమగ్నమవడం" - సర్వేపల్లి రాధాకృష్ణన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...


# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Telangana Economy - Vyavasaya Rangam (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - Regionalism (ప్రాంతీయతత్వం) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Verbal (Logical) Reasoning - Rankings (ర్యాంకింగ్స్) \| General Studies for All Competitive Exams |
| Telangana Economy - Vyavasaya Rangam (Part-3) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement- తెలంగాణలో హస్తకళా రంగం - నైపుణ్యాలు \| General Studies for All Competitive Exams |
| Social Exclusion - Terrorism (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Verbal Reasoning - Sitting - Arrangement (Part-1) \| General Studies for All Competitive Exams \| TSAT |

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 18

- అమ్లాన్ దత్తా (ఎకనామిస్ట్) మరణం – 2010
- ఆధ్యాత్మిక గురువు రామకృష్ణ పరమహంస జననం – 1836
- బ్యాటరీని ఆవిష్కరించిన ఇటలీ శాస్త్రవేత్త అలెస్సాండ్రో వోల్టా జననం – 1745
- దగ్గుబాటి రామానాయుడు (భారతీయ చిత్ర నిర్మాత) మరణం – 2015
- సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ మరణం – 1939

## కరంట్ అఫైర్స్: జనవరి 2026 అంతర్జాతీయ అంశాలు




"జాతీయ, అంతర్జాతీయంగా జరుగుతున్న పలు విశేషాలను కరంట్ అఫైర్స్ శీర్షికన టి-సాట్ అందిస్తుంది. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని ఈ వారం జనవరి 2026లో జరిగిన అంతర్జాతీయ అంశాలను సమగ్రంగా వివరించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా పసిఫిక్ లోని కొన్ని ప్రాంతాలలో రేడియో కమ్యూనికేషన్లకు అంతరాయం కలిగించే సోలార్ ఫ్లేర్ గురించిన సమాచారాన్ని, భారత్, అమెరికాల మధ్య జరిగిన ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ ఉద్దేశ్యం, టిబెట్ కు చెందిన తొంభైఏళ్ళ దలైలామాను వరించిన చారిత్రాత్మక గ్రామీ అవార్డ్ గురించి వివరించారు. అరుణాచల్ ప్రదేశ్ లో జనవరి 19-24 మధ్య తేదీల్లో జరిగిన అగ్ని పరీక్ష సంయుక్త విన్యాసాల విశేషాలు, ఏప్రిల్ 26న న్యూఢిల్లీలో జరగబోయే గ్లోబల్ బిగ్ క్యాట్స్ సమ్మిట్ విశేషాలు తెలుసుకోవచ్చు. ఫ్లోరిడాలో జరగాల్సిన ఆర్టెమిస్ 2 ప్రయోగం ఎందుకు ఆలశ్యమైంది, దావోస్ లో జరిగిన 56వ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ విశేషాలను వివరించారు. .

"మనస్ఫూర్తిగా పని చేయనివారు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోలేరు" - అబ్దుల్ కలాం

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం

## ఉద్యోగాలు :

- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ పోస్టులు
- హైదరాబాద్ – పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ ఏఎఫ్ఎస్ బేగంపేటలో పీజీటీ, టీజీటీ, ప్రైమరీ టీచర్, డాక్టర్, నర్స్, స్పోర్ట్స్ కోచ్, కౌన్సెలర్ తదితర పోస్టులు
- ముంబై - భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో డిప్లొమా అప్రెంటిస్, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్, ఐటీఐ అప్రెంటిస్ పోస్టులు
- తిరుపతి - శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో మెడికల్ ఆఫీసర్స్, స్టాఫ్ నర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ తదితర పోస్టులు
- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ లో అప్రెంటిస్ పోస్టులు
- న్యూఢిల్లీ – డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీలో సైంటిస్ట్-సీ గెజిటెడ్ గ్రూప్ -ఏ పోస్టులు
- హుబ్లీ ఎలక్ట్రిసిటీ సప్లయ్ కంపెనీ లిమిటెడ్ లో ఎలక్ట్రీషియన్ ట్రేడ్ అప్రెంటిస్ పోస్టులు
- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ లో టెక్నీషియన్ అప్రెంటిస్, ట్రేడ్ అప్రెంటిస్ పోస్టులు
- హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ లో గ్రాడ్యుయేట్ ఇంజినీర్స్, డిప్లొమా ఇంజినీర్స్, సేఫ్టీ ఆఫీసర్స్ తదితర పోస్టులు
- మినీరత్న కంపెనీ హెచ్ ఎల్ ఎల్ లైఫ్ కేర్ లిమిటెడ్ లో మేనేజ్ మెంట్ ట్రెయినీ పోస్టులు

## ప్రవేశాలు:

- ఇందిరాగాంధీ రాష్ట్రీయ ఉరాన్ అకాడమీలో పైలట్ కోర్సుల్లో ప్రవేశాలు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ఆరోగ్యమిత్ర: అలసట వెనుక అసలు కారణం "అనీమియా"



రక్తంలో ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలు తగినంతగా లేకపోవడం వల్ల శరీరంలోని కణజాలాలకు ఆక్సిజన్ సరఫరా తగ్గుతుందని సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, డాక్టర్ సోమనాథ్ గుప్త అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో "అలసట వెనుక అసలు కారణం – అనీమియా" అనే అంశంపై డా. సోమనాథ్ మాట్లాడుతూ స్త్రీలలో ఎక్కువగ నెలసరి సమయాలలో రక్తహీనత సమస్య ఉంటుందని అన్నారు. హిమోగ్లోబిన్ ఒక ప్రోటీన్, ఇది ఎర్ర రక్త కణాల యొక్క అత్యంత ముఖ్యమైన భాగం. శరీరమంతా కణాలకు ఆక్సిజన్ తీసుకెళ్లడానికి, పంపిణీ చేయడానికి ఒక వాహనంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. శరీరంలో రక్తం ఉత్పత్తి కావడానికి తగిన ఆహారాన్ని తీసుకోవాలని, అందుకోసం ఐరన్, విటమిన్ బి12, ఫోలిక్ యాసిడ్ ఉన్న పదార్థాలను తీసుకోవాలని సూచించారు. రక్తహీనత సమస్యకు చికిత్స కంటే నివారణ ఒక్కటే ఉత్తమ మార్గమని, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వ్యక్తులు, రక్తస్రావం అధికంగా అయ్యే స్త్రీలు తప్పనిసరిగా వైద్యులను సంప్రదించి వారి సలహామేరకు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 19

- భారత స్వాతంత్ర్య సమర యోధుడు గోపాలకృష్ణ గోఖలే మరణం – 1915
- మరాఠా సామ్రాజ్యానికి ఆద్యుడైన ఛత్రపతి శివాజీ జననం – 1630
- పంకజ్ కుమార్ ముల్లిక్ (గాయకుడు) మరణం – 1978
- తెలుగు సినిమా దర్శకుడు కె. విశ్వనాథ్ పుట్టినరోజు – 1930
- సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన నికోలస్ కోపర్నికస్ జననం – 1473

## ఉన్నత స్థితికి ఎదగడానికి "చదువు" ఒక సాధనం: సైకాలజిస్ట్ నెహ్రూ




చదువు విజ్ఞానాన్ని పెంచుకోవడానికి, ఉన్నత స్థితికి ఎదగడానికి ఒక సాధనమనే మార్గం నుంచి చదవకపోతే జీవితమే లేదనే స్థితికి సమాజం తీసుకువెళ్ళిపోతున్నదని సీనియర్ సైకాలజిస్ట్ పి. జవహర్ లాల్ నెహ్రూ అన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో "పరీక్షల వేళ, పిల్లలతో ఇలా" అనే అంశంపై నెహ్రూ మాట్లాడుతూ చదువు మానసిక, శారీరక స్థితులపైన తీవ్రమైన ప్రభావం చూపిస్తున్నదని అన్నారు. చదువు పట్ల పిల్లల్లో తాము కోరుకున్నది ఒకటి, చేస్తున్నది ఇంకొక్కటి అనే ధోరణి ఏర్పడుతున్నదని అన్నారు. అందుకని పిల్లలు ఎలా చదువుకోవలనుకుంటున్నారో ఆ పద్ధతిలోనే చదువుకునేలా తల్లిదండ్రులు చేయగలిగితే పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఇంట్లోని వాతావరణ పరిస్థితుల కారణంగా పిల్లల మానసిక స్థితి ఆధారపడి ఉంటుందని అన్నారు. తల్లిదండ్రులు ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టించాలని, పిల్లల భావోద్వేగాలను గమనిస్తూ శ్రేయోభిలాషుల్లా ప్రవర్తించాలని పేర్కొన్నారు.

"విజయం ప్రయాణమే గానీ గమ్యం కాదు" - బ్రూస్‌లీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 20

- అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం
- తెలుగు రంగస్థల నటుడు స్థానం నరసింహారావు మరణం – 1971
- హైదరాబాద్ లోని దిల్‌షుఖ్ నగర్ ప్రాంతంలో వరుస పేలుళ్ళు. 12గురు మృతి – 2013
- ప్రసిద్ధ శాస్త్రవేత్త శాంతిస్వరూప్ భట్నాగర్ జననం – 1894
- వైద్య శాస్త్రవేత్త, ఇన్సులిన్ ఆవిష్కర్త, నోబెల్ బహుమతి గ్రహీత ఫ్రెడరిక్ బాంటింగ్ మరణం – 1941
- ఎబి వాజ్‌పేయి మరియు నవాజ్ షరీఫ్ లాహోర్‌లో లాహోర్ ప్రకటనపై సంతకం చేశారు - 1999

### రైతుమిత్ర: తేనెటీగల పెంపకంతో రైతులకు అదనపు ఆదాయం



తేనెటీగల ప్రాముఖ్యత వాటి పెంపకం లో పాటించాల్సిన పద్ధతుల గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డా. వి. సునీత తెలియజేశారు. ఈ వారం టి - సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొని తేనెటీగల పెంపకంతో రైతులకు అదనపు ఆదాయం అనే అంశంపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. తేనెటీగల రకాలు వాటి సంఖ్య తగ్గడానికి కారణాలను తెలిపారు. దాదాపు 80 శాతం పంటలలో పరపరాగ సంపర్కం కావడంలో తేనెటీగలు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే తేనెటీగలు ఒక సంవత్సరంలో ఎంత తేనెని ఉత్పత్తి చేస్తాయో తెలిపారు. తేనెటీగల పెంపకంలో కావాల్సిన పరికరాలు, అనువైన ప్రదేశం, తేనెటీగల బాక్స్, ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. తేనెటీగలను పురుగు మందుల బారి నుండి ఎలా రక్షించాలో వివరిస్తూ, తేనెటీగల పెంపకం వలన పంటల దిగుబడి పెరుగుతుందని రైతులకు తెలిపారు.

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 21

- స్లమ్‌డాగ్ మిలియనీర్, బ్రిటిష్ చిత్రం హాలీవుడ్‌లో 81 వ అకాడమీ అవార్డుల కార్యక్రమంలో ఎనిమిది ఆస్కార్‌లను గెలుచుకుంది – 2009
- ప్రపంచ ఆలోచనా దినం (బాడెన్ పావెల్ పుట్టినరోజు - స్కౌట్స్ మరియు గైడ్స్ వ్యవస్థాపకుడు)
- తిరుపూర్ తమిళనాడు 32 వ జిల్లా ఏర్పడింది – 2009
- భారత స్వాతంత్ర్య యోధుడు, భారతరత్న అవార్డు గ్రహీత మౌలానా అబుల్ కలాం ఆజాద్ మరణం – 1958
- కస్తూరిబాయి గాంధీ మరణం – 1944


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

## వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ఫిబ్రవరి 23rd Rythumithra

06:00PM – 07:00PM

ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు TG EDCET 2026

06:00AM – 07:00AM

07:00AM – 08:00AM

ఫిబ్రవరి 26th MANO MITHRA

04:00PM – 05:00PM

ఫిబ్రవరి 27th Aarogya Mithra

04:00PM – 05:00PM

ఫిబ్రవరి 28th Vyavasayam

06:00PM – 07:00PM

మార్చి 01st Spoorthy

11:00AM – 12:00PM





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
| --- | --- |
| ఫిబ్రవరి 24th Horticulture<br>04:00PM – 05:00PM<br><br>ఫిబ్రవరి 25th Saagu Chattalu<br>04:00PM – 05:00PM<br><br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br><br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు TG EDCET 2026<br>06:00AM – 07:00AM<br>07:00AM – 08:00AM<br><br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM<br><br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు GS FOR ALL COMPETITIVE EXAMS | ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు<br>TG ICET 2026<br>05:00AM – 05:30AM<br>05:30AM – 06:00AM<br><br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు<br>TG LAWCET 2026 06:00AM – 06:30AM<br>06:30AM – 07:00AM<br><br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు TG EAPCET 2026<br>07:00AM – 08:00AM<br>08:00AM – 09:00AM<br><br>ఫిబ్రవరి 23 నుంచి ఫిబ్రవరి 28 వరకు<br>SIET 09:30AM - 10:00AM<br>10:00AM - 10:30AM<br>12:00PM - 12:30PM 01:30PM - 02:00PM<br>02:00PM - 02:30PM<br>03:00PM - 03:30PM<br>03:45PM - 04:15PM |



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు<br>DR. BRAOU 02:00PM – 03:00PM<br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు<br>TG ICET 2026<br>05:00PM – 05:30PM<br>05:30PM – 06:00PM<br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు<br>TG LAWCET 2026<br>06:00PM – 06:30PM<br>06:30PM – 07:00PM<br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు<br>TG EAPCET 2026<br>07:00PM – 08:00PM<br>08:00PM – 09:00PM | ఫిబ్రవరి 22nd AAROGYAMITHRA<br>11:00AM - 12:00PM<br>ఫిబ్రవరి 22nd MANOMITHRA 12:00PM – 01:00PM<br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు<br>DR. BROAU 12:30PM – 01:30PM<br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు<br>CURRENT AFFAIRS 03:10PM – 03:35PM<br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 05:30PM 05:30PM - 06:00PM<br>09:00PM - 09:30PM 09:30PM - 10:00PM<br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు<br>OSMANIA UNIVERSITY 10:00PM – 11:30PM<br>ఫిబ్రవరి 16th Spoorthy 07:00PM – 08:00PM<br>ఫిబ్రవరి 23 నుంచి మార్చి 01 వరకు<br>TG EDCET 2026 08:00PM – 09:00PM<br>09:00PM – 10:00PM |

T-SAT టైమ్స్

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET